# బడి పిలుస్తోంది - 5

| | | | | |
|---|---|---|---|---|
| పల్లవి : | అన్నో పిలచింది | - | మన బడి నిన్ను పిలచింది | |
| | | - | అన్నో పిలచింది | |
| | అన్నా నిన్ను పిలచింది | - | మీ పిల్లల చేర్చమంది | |
| | | | అన్నోయ్.. | |
| | అన్నా నిన్ను పిలచింది | - | మీ పిల్లల చేర్చమంది | |
| | మంచి విద్య అందించి | - | భావి బాటలు వేయమంది | ..అన్నో.. |
| చరణం: | పైసా ఖర్చు లేదు లేదు | | | |
| | పైగా ఇస్తరు పుస్తకాలు | | ..పైసా.. | |
| | యూనిఫాములు బస్సు పాసులు | | | |
| | ట్రాన్స్‌పోర్టు ఛార్జిలిస్తరు | | ..యూనిఫాము.. | |
| | నాణ్యమైన ఉచిత విద్యను | - | నేర్పుతోడ అందిస్తరు | ..అన్నో.. |
| చరణం: | ఆటలంటరు పాటలంటరు | | | |
| | పాఠాలతో కలిపి చెప్తరు | | ..ఆట.. | |
| | ప్రాజెక్టులు అప్పగిస్తరు | | | |
| | ప్రయోగాలు చేయిస్తరు | | ..ప్రాజెక్టులు.. | |
| | మెలకువగా జీవించే | - | మెళకువలను నేర్పిస్తరు | ..అన్నో.. |
| చరణం: | చదువు సంధ్య చక్కగ జెప్తరు | | | |
| | మంచి భోజనమందిస్తరు | | ..ఆట.. | |
| | గవర్నమెంటు పాఠశాల్లో | | | |
| | ఘనమైన బోధజేస్తరు | | ..ప్రాజెక్టులు.. | |
| | ప్రతిభకు పట్టం గట్టి | - | స్కాలర్ షిప్ మంజూరు చేస్తరు | ..అన్నో.. |

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com